క్లుప్తంగా

నేడు ముత్యాలమ్మ జాతర



మొగల్తూరులో నడివీధి ముత్యాలమ్మ ఘటాలను ఉంచిన పూరిపాక

మొగల్తూరు: మొగల్తూరులో వేంచేసియున్న గ్రామ దేవత నడివీధి ముత్యాలమ్మవారి జాతరను బుధవారం ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏటా సంక్రాంతి వెళ్లిన మరుసటి రోజున వచ్చే బుధవారం లేదా ఆదివారం అమ్మవారి జాతరను నిర్వహించి సాగనంపడం ఆనవాయితీ. సంక్రాంతి పండుగకు గ్రామానికి వచ్చిన ఆడపడుచులు జాతర ముగిసిన తరువాతే తిరుగు ప్రయాణమవుతారు.

బీసీ మహాసభ కన్వీనర్ల నియామకం

పెనుగొండ: జాతీయ బీసీ మహాసభ ఆచంట విభాగం కన్వీనర్లను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అల్లా సూర్యభాస్కరరావు తెలిపారు. ఆచంట వేమవరం కర్ణ భవ కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. మండల కన్వీనరుగా ఆచంట వేమవరానికి చెందిన తాళ్ల కుమార స్వామి, యువజన కన్వీనర్‌గా ముప్పన సుబ్రహ్మణ్యం నియమిస్తూ నియమక పత్రాలు అందించారు. సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో కృషి చేయడమే జాతీయ బీసీ మహాసభ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సప్తాహ మహోత్సవాలు

నరసాపురం రూరల్: మండలంలోని సీతారాంపురం నార్త్ పంచాయతీలోని పట్టాభిరామాలయంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సప్తాహ మహోత్సవాలు మంగళవారం ఘనంగా కొనసాగాయి. గ్రామానికి చెందిన చినమిల్లి వెంకటేశ్వరరావు, లావణ్య దంపతులు, వేగిరాతు ఆది గణేష్, నీలిమ దంపతులు ప్రత్యేపూజలు నిర్వహించి పవళింపు సేవలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భజనలు, హరికథలు, నాదస్వరం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కాలినడక భక్తుల కోసం సత్రం నిర్మాణం

తాడేపల్లిగూడెం రూరల్: ద్వారకాతిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వెళ్ళే భక్తుల సౌకర్యార్థం తాడేపల్లిగూడెం పట్టణ శివారు జువ్వలపాలెం రాధాకృష్ణులు, కామధేనువు రిక్వెస్ట్ బస్టాప్ వద్ద రూ.3లక్షలు వ్యయంతో ధర్మసత్రం నిర్మించారు. గ్రామానికి చెందిన కుంచే కృష్ణ, కుంచే సుబ్బారావు వారి తల్లిదండ్రులు శేషగిరిరావు -లీలావతి జ్ఞాపకార్థం పూజలు, యాగాలు, విశ్రాంతి తీసుకునే నిమిత్తం సత్రం నిర్మించారు. ఈ సత్రానికి మంగిన రామలింగేశ్వరరావు జ్ఞాపకార్థం వారి భార్య జయలక్ష్మి, కుమారుడు మంగిన ఆంజనేయులు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. గుండుమోగుల బలుసులు, పాలూరి వెంకటేశ్వరరావు, పాలూరి బూరయ్య పాల్గొన్నారు.

ఉచిత మానసిక ఆరోగ్య వైద్య శిబిరం

అత్తిలి: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం ఉచిత మానసిక ఆరోగ్య వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కె నాగరాజు, డాక్టర్ ఆర్ సురేఖ తెలిపారు. జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించే ఈశిబిరంలో ఫిట్స్, మతిమరుపు, జీవితంపై విరక్తి, నిద్రపట్టకపోవడం, ఆత్మహత్యప్రయత్నాలు, కొత్తవారితో మాట్లాడాలంటే భయం, జబ్బులేకపోయినా ఉన్నదనేభావన, దెయ్యంపట్టినట్లు ప్రవర్తించడం, చేతబడి అనుమానం, మద్యానికి బానిస కావడం, స్మోకింగ్, డ్రగ్స్ తదితర వ్యాధులకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఉచితంగా మందులు అందజేస్తారని జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం డాక్టర్ హన్న కోమలి తెలిపారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

తాడేపల్లిగూడెం రూరల్: సంక్రాంతిని పురస్కరించుకుని మండలంలోని జగన్నాథపురం గ్రామంలో నిర్వహించిన ముగ్గులు, కుర్చీలాట, రన్నింగ్, స్లో సైక్లింగ్ ఆటల పోటీల విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు కండెల్లి సోమరాజు మాట్లాడుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ముగ్గుల పోటీల్లో గాడ ప్రసన్న, వి.సంధ్య, ఎస్.సింధు, బాలికల కుర్చీలాటలో కె.శ్రావణి, మద్ది కీర్తన, రన్నింగ్ సీనియర్స్‌లో ఎస్.రాజు, జూనియర్స్ రన్నింగ్‌లో నిత్యజీవ రాజు, నమ్మి బాలు, కుర్చీలాటలో కె.శ్రావణి, మద్దిశెట్టి కీర్తన, స్లో సైక్లింగ్‌లో ఆర్.సాయిసంధ్య, యు.విజయ, జూనియర్స్ విభాగంలో జానీ, జ్యోతి, పీలా జశిత, జూనియర్స్ రన్నింగ్‌లో ముకుందా, హర్షవర్ధన్‌లకు బహుమతులు అందజేశారు. పీలా గాదినాయుడు, పక్కుర్తి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ రాక... ఆనందంలో లబ్ధిదారులు

- పెరిగిన పింఛన్‌తో సంబరపడుతున్న వృద్ధులు
- అవ్వాతాతలకు రూ.రూ.2,750 అందజేత



పాలకొల్లు మండలం వడ్లవానిపాలెంలో లబ్ధిదారుడికి పింఛను అందజేస్తున్న సర్పంచ్ పెన్మెత్స పద్మ

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఆరు నెలలకు అర్హులైనవారందరికీ పింఛన్లు మంజూరు చేయడంతో లబ్ధిదారులు సంబరపడుతున్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ మంజూరు కావాలంటే ఏళ్ల తరబడి ఎదురు చూపులు చూసేవారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలంటే సంతకాల కోసం అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారు. వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి వృద్ధుడి ఇంటికి వెళ్లి వాళ్ల దరఖాస్తులు ఆన్‌లైన్ చేసిన తదుపరి నెలలోనే అవినీతి, అక్రమాలు రాజకీయ సిఫార్సులు, వర్గ రాజకీయాలకు అతీతంగా పింఛన్ పొందేలా వెసులుబాటు కల్పించారు. ప్రస్తుత విధానంలో పింఛన్లు మంజూరు కావడం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన పింఛన్ సొమ్ము

ప్రజా సంకల్పయాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వృద్ధుల పింఛన్ సొమ్ము పెంచుతుంటానని ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది జనవరిలో వృద్ధులందరికీ రూ.2,750 పింఛన్ అందజేశారు. 2019 ఎన్నికల ముందు నాటికి కేవలం వృద్ధులు రూ.1000 పింఛన్ పొందేవారు. ప్రజాసంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వృద్ధులకు పింఛన్ సొమ్ములు నెలకు రూ.2,000 అందిస్తానని హామీ ఇవ్వడంతో చంద్రబాబునాయుడు పదవీ వ్యామోహంతో ఎన్నికల ముందు పింఛన్ సొమ్ములు పెంచారు. వైఎస్సార్ సీపీ అధికారంలో వచ్చిన ఈ మూడేళ్ల కాలంలో వృద్ధుల పింఛన్ సొమ్ములు రూ.2,750కి పెరిగాయి. ప్రతి నెలా కోడి కూతకు ముందుగానే వలంటీర్లు తలుపులు తట్టి అవ్వా, తాతలకు పింఛన్ సొమ్ములు చేతికి అందివ్వడంతో వారంతా మురిసిపోతున్నారు.

పాలకొల్లు నియోజకవర్గంలో పింఛన్ల వివరాలు ఇలా..

	పాతవి	కొత్తవి	మొత్తం
పాలకొల్లు మండలం	8,749	378	9,127
పాలకొల్లు పట్టణం	6,104	179	6,283
యలమంచిలిమండలం	9,906	350	10,256
పోడూరు (8 గ్రామాలు)	3,486	217	3,703

అవసరాలకు ఆసరాగా పింఛను



అవసరాలకు ఆసరాగా పింఛన్ సొమ్ములు ఉపయోగపడుతున్నాయి. నా భర్త చనిపోయి ఏడాది గడిచింది. నా భర్తకు కూడా గతంలో పింఛన్ వచ్చేది. ఆయన చనిపోయిన తరువాత నాకు పింఛన్ వస్తోంది. అర్జీ అందజేసిన వెంటనే పింఛన్ మంజూరైంది.

– పెన్మెత్స ద్రౌపది, వడ్లవానిపాలెం

ఎంతో ఆనందంగా ఉంది



అనారోగ్యంతో బాధపడుతున్నా. మోకాళ్ల నొప్పులు. శస్త్ర చికిత్స చేయించుకోవాలి. కొత్తగా పింఛన్ మంజూరు కావడం ఎంతో ఆనందం కలిగింది. పింఛను సొమ్ము మందు బిళ్లలకు ఉపయోగపడతాయి. ముఖ్యమంత్రి జగన్‌కి కృతజ్ఞతలు

– కుదుపూడి వెంకటలక్ష్మి, పెచ్చెట్టిపాలెం

రుణపడి ఉంటా



నా భర్త ఏడాది క్రితమే చనిపోయారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసిన వెంటనే మంజూరు చేశారు. చిన్న అవసరాలకు ఆ డబ్బులు ఉపయోగపడతాయి. పింఛన్ మంజూరు చేసిన సీఎం జగన్ నాకు పెద్ద కొడుకు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటా.

– మంతెన సత్యవతి, వృద్ధురాలు, దిగమర్రు

ప్రజా రక్షణలో పోలీసులే కీలకం



పెనుగొండ పోలీసులకు యూనిఫాం అందిస్తున్న నూలి తాతాజీ

పెనుగొండ: సమాజంలో ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర కీలకమని, వారిని గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని నగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ నూలి తాతాజీ అన్నారు. దివంగత నూలి శ్రీవాస్తవ్ జ్ఞాపకార్థం తండ్రి నూలి వెంకట సత్య కోటేశ్వర గుప్త (తాతాజీ) పెనుగొండ పోలీసులకు యూనిఫాంలు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు మేడపాటి చిరంజీవిరెడ్డి, పిల్లి సత్తిరాజు, లక్ష్మీ లాలిత్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జుత్తిగలో ధనుర్మాస ఉత్సవాల ముగింపు

పెనుమంట్ర: ధనుర్మాసం ముగింపు సందర్భంగా నెల రోజులుగా నిర్వహించనున్న ధనుర్మాస ఉత్సవాలు, ఉమా వాసుకీ రవి సోమేశ్వరస్వామి ఉత్సవాలు మంగళవారంతో ముగిసాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు అర్చన, విశేష అభిషేకాలు నిర్వహించారు. గ్రామ వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు నల్లమిల్లి విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రోజూ యువత పల్లకీ సేవ నిర్వహించారు. ముగింపు ఉత్సవాల్లో భాగంగా యువత సంప్రదాయ దుస్తులు ధరించి అర్చన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం పల్లకీని భుజాలపై ఎత్తుకుని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తమనపూడి వీర్రెడ్డి, ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడాలి

తాడేపల్లిగూడెం రూరల్: భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఇఫ్టూ జిల్లా నాయకుడు మామిడి దాన వరప్రసాద్ అన్నారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం పెదతాడేపల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి వరప్రసాద్ మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తూ జారీ చేసిన జీవో నెం.1ను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. డి.వెంకట్రావు,ఎం.లక్ష్మీపతి, కే.నరేష్, ఎస్.కృష్ణ, నాగేశ్వరరావు, తాతారావు, ఏసురత్నం, ఉడత రాంబాబు, పోలు పాల్గొన్నారు.

పెనుమంట్రలో నేడు గడపగడపకు మన ప్రభుత్వం



పెనుమంట్రలో ఏర్పాటు చేసిన స్వాగత ద్వారాలు

పెనుమంట్ర: మండల కేంద్రమైన పెనుమంట్రలో 18వ తేదీ బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల నుంచి నిర్వహించనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో ప్రారంభమవుతుందని పెనుమంట్ర వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి, సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఇంటింటికీ వెళ్లి పథకాల అమలు తీరుపై ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను, గ్రామస్తుల సమస్యలను తెలుసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు పాల్గొంటారని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొనాలని వారు కోరారు.

ఎస్సీ వర్గాల అభివృద్ధి జగనన్నకే సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: ఎస్సీ సామాజిక వర్గానికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు రికార్డు స్థాయిలో అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ అన్నారు. మంగళవారం తాతాజీ తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ సబ్‌ప్లాన్‌పై కేంద్రం గణాంకాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో నిలబడడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి పాలనకు నిదర్శనమన్నారు. దేశంలోని 22 రాష్ట్రాల్లో ఎస్సీ సామాజిక వర్గాల్లో 29.84 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరితే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 29.10 లక్షల కుటుంబాలకు సబ్‌ప్లాన్‌తో లబ్ధి చేకూరిందన్నారు. 6.15 లక్షల మంది ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల్లో ఈడబ్ల్యూఎస్, ఎల్‌ఐజీ ద్వారా పట్టణ ప్రాంతాల్లో 3.29 లక్షల గృహాలను నిర్మించగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 1.38 లక్షల ఇళ్ల నిర్మాణంతో అగ్రస్థానంలో ఉన్నట్లు గణాంకాలు చెపుతున్నాయన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారంటూ కొందరు ప్రతిపక్ష నేతలు కోర్టులకు వెళ్లారని కనీసం నివేదికలు చూసైనా ఆ నాయకులకు కనువిప్పు కలగాలని కోరుకుంటున్నానన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అభివృద్ధితోనే సమాధానం చెబుతుందని తాతాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌పార్టీ నాయ కులు గంటా నరేష్, పాలపర్తి కృపానాథ్, తెన్నేటి సామ్యూల్, బెజ్జవరపు నాగరాజు, పెచ్చెట్టి కృష్ణాజీ, తలువూరి భుజంగరావు, పిల్లా అప్పాజి, తాడి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రారంభం



మొగల్తూరు భారత్ గ్యాస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పాస్టర్ దైవాశీర్వాదం

మొగల్తూరు: మండలంలోని గ్యాస్ వినియోగదారులకు అందుబాటులో సుప్రీం భారత్ గ్యాస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పాస్టర్ ఈద దైవాశీర్వాదం అన్నారు. మంగళవారం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన సుప్రీం గ్యాస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఇప్పటి వరకు భారత్ గ్యాస్ వినియోగదారులు నరసాపురం నుంచి సేవలు పొందేవారని ఇకపై మొగల్తూరులో సుప్రీం భారత్ కార్యాలయం నుంచి సేవలు పొందవచ్చని సంస్థ అధినేత సరాకుల రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎన్నాబత్తుల ఉషారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు కుక్కల మోహన్‌రావు, కొల్లాబత్తుల రాంపండు, ఎం కిరణ్‌కుమార్, చవ్వాకుల మధు, విలియమ్, వేదాల ఆనంద్, సరాకుల యోనా పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

పాలకొల్లు అర్బన్: మండలంలోని చింతపర్రులో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై కె శ్రీనివాస్ తెలిపారు. వీరి నుంచి రూ.36,240 నగదు, 11 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

19న మార్టేరులో వేమన జయంత్యుత్సవాలు

పెనుమంట్ర: విశ్వకవి మహాయోగి వేమన జయంత్యుత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 19న పెనుమంట్ర మండలం మార్టేరులో జిల్లాస్థాయిలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడు ద్వారపూడి వేణుగోపాల కృష్ణారెడ్డి, మార్టేరు ఎంపీటీసీ గుడిమెట్ల లక్ష్మణరెడ్డి మంగళవారం తెలిపారు. 19వ తేదీ ఉదయం మార్టేరులోని వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో విద్యార్థినీ, విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగంలో వేమనపై పద్య, వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 18వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు 9492222228, 8499857333, 7780484313 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. 19వ తేదీ ఉదయం 9గంటల నుంచి వేణుగోపాల స్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ పోటీలు నిర్వహించి అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. 7,8 తరగతుల విద్యార్థులను జూనియర్స్‌గా, 9,10 తరగతి విద్యార్థులను సీనియర్స్‌గా పరిగణించి పోటీలు నిర్వహిస్తామన్నారు.

ఆహ్లాదంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చించినాడలో గురువులను సన్మానించిన 1994-95 బ్యాచ్ విద్యార్థులు



పెనుమదం హైస్కూల్లో 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

యలమంచిలి: చించినాడలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు సందడి చేశారు. చించినాడ జెడ్పీ హైస్కూల్లో 1994-95లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం పేరిట మంగళవారం పాఠశాలలో కలుసుకున్నారు. 28 ఏళ్ల తరువాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, యోగక్షేమాలను తెలుసుకుని అనంతరం వారి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కనకరాజు, మోజెష్, సత్యవతి, శేషగిరిరావు, వేణుగోపాలరావు, రంగారావు మాస్టార్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు పూర్వ విద్యార్థులకు తమ ఆశీస్సులు అందజేశారు. మధ్యాహ్నం విందు తరువాత సరదా జోకులు, కబుర్లతో అల్లరి చేస్తూ చదువుకునే రోజుల్లో చేసిన అల్లరిని నెమరువేసుకుంటూ సరదాగా ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. చివరగా గ్రూపు ఫొటో తీసుకుని తీపి జ్ఞాపకాలను మోసుకుంటూ వీడ్కోలు పలికారు. కార్యక్రమం నిర్వహణకు సత్తి వెంకట ప్రసాద్, బళ్ల గణపతి, కొప్పినీడి శ్రీనివాసరావు, రామకృష్ణ, సునీత, జాన్సీ తదితరులు సహకరం అందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

పోడూరు: పెనుమదం హైస్కూల్లో మంగళవారం 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సందడి నెలకొంది. చాలాకాలం తరువాత పూర్వ విద్యార్థులంతా ఒకరినొకరు కలుసుకోవడంతో పాఠశాలలో ఆనాటి తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వేదికపై కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన తమ గురువులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు శేషావతారం, శర్మ, విజయలక్ష్మి, పూర్వ విద్యార్థులు శ్రీనివాసుల శ్రీధర్, అల్లు మురళి, బొడ్డు సుబ్బారావు, ఆళ్ల సురేష్, అడబాల సత్తిబాబు, కట్టా శ్రీను, కడలి విష్ణు, గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు



వేములదీవిలో బాలీబాల్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

నరసాపురం రూరల్: పండుగ సమయాల్లో యువత క్రీడలపై మక్కువ చూపాలని సీఐటీయూ నాయకులు కవురు రాజేష్, దుర్గా ప్రసాద్ అన్నారు. మండలంలోని వేములదీవిలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రీడాపోటీల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన వాలీబాల్ టోర్నీ హోరాహోరీగా సాగింది. నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో 8 జట్లు పాల్గొనగా మంగళవారం ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మొగల్తూరు, రుస్తుంబాద జట్ల మధ్య నిర్వహించిన మ్యాచ్‌లో రుస్తుంబాద జట్టు విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. మొగల్తూరు జట్టు ద్వితీయ, వేములదీవి జట్టు తృతీయ బహుమతులను గెలుచుకున్నాయి. ఈ పోటీకు రిఫరీగా కోటిపల్లి కన్నబాబు వ్యవహరించారు. మామిడిశెట్టి మోహన్‌కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు, కవురు బాబి, బొక్కా దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

నరసాపురం: రుస్తుంబాదలో గోగులమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 28వ జాతీయ స్థాయి ఇన్విటేషన్ కప్ పురుషుల, మహిళల కబడ్డీ టోర్నమెంట్ పోటీలు తుదిదశకు చేరుకున్నారు. ఈనెల 14న ప్రారంభమైన టోర్నమెంట్ నేటి అర్ధరాత్రితో ముగియనుంది. బుధవారం ఉదయం సెమీస్, రాత్రి ఫైనల్స్ పోటీలు నిర్వహించనున్నారు. విజేతలకు మొత్తం రూ.5 లక్షలు ప్రైజ్‌మనీ, షీల్డ్‌లు అందిస్తారు. రాత్రిపూట ఫ్లడ్‌లైట్స్ వెలుగులో నిర్వహించే పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రేక్షకులు హాజరవుతున్నారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్ ఆధ్వర్యంలో 150 మంది రిఫరీలు పోటీల నిర్వహణ చూస్తున్నారు. మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్‌లు పోటీల పర్యవేక్షిస్తున్నారు.

అలరించిన బొమ్మల కొలువు



జిన్నూరులోని బొమ్మల కొలువు



పీకేఎల్ రామాలయంలోని బొమ్మల కొలువు

పోడూరు: సంక్రాంతి సంబరాల్లో భాగంగా జిన్నూరుకు చెందిన పురోహితులు నుదురుపాటి రాంబాబు శాస్త్రి మంగళవారం ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందరికీ ఆకర్షించింది. నుదురుపాటి సతప్ప స్ఫూర్తితో ఆయన కుమా రుడు రాంబాబు శాస్త్రి 27 ఏళ్లుగా ఏటా సంక్రాంతి పండుగ రోజుల్లో బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్నారు. కొండపల్లి, విశాఖపట్నం, కోయంబత్తూరు తదితర ప్రాంతాల నుంచి ఆయన బొమ్మలు సేకరిస్తుంటారు. రామాయణం, మహాభారతం, భాగవతం సన్నివేశాలు, సంక్రాంతి, ఉగాది, దీపావళి వంటి పండుగ సన్నివేశాలు, వివిధ చేతివృత్తుల వారు, వివిధ పంటలు, రైతులు, కార్మికులు అనేక రకాల వృత్తులకు సంబంధించిన బొమ్మలను ఏర్పాటు చేశారు.

రామాలయంలో బొమ్మల కొలువు

పాలకొల్లు సెంట్రల్: సంక్రాంతి సందర్భంగా స్థానిక బుధవారపు వీధి రామాలయంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. మంగళవారం మహిళలు ఆలయంలోని బొమ్మల కొలువును ఆసక్తిగా తిలకించారు. అనంతరం లలిత పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, సునీత, సీతామహాలక్ష్మి, లీలా కుమారి, శాంతకుమారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.